ప్రజాశక్తి
శుక్రవారం 26 జూలై 2024
5
శ్రీకాకుళం



నేడు జెసి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా నియమితులైన ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ గురువారం జిల్లాకు చేరుకున్నారు. అన్నమయ్య జిల్లాలో జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహించి బదిలీపై వచ్చిన ఆయన శుక్రవారం ఉదయం పది గంటలకు బాధ్యతలు స్వీకరించనున్నరు. జిల్లాకు చేరుకున్న ఆయన కలెక్టర్ బంగ్లాలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జెసి ఫర్మాన్



నిరసన తెలుపుతున్న ఇపిఎస్ పెన్షనర్లు

ఇపిఎస్ పెన్షనర్లకు మొండిచెయ్యి

- కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు అన్యాయం
- రూ.వెయ్యి, రెండు వేలతో ఎలా బతకాలి?
- మూడోసారి అధికారంలోకి వచ్చినా హామీని అమలు చేయని బిజెపి
- ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్‌పర్సన్స్ నాయకుల ధ్వజం
- ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ఇపిఎస్ పెన్షనర్ల ధర్నా

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

అతి తక్కువ పెన్షన్‌తో ఇబ్బందులు పడుతున్న ఇపిఎస్ పెన్షనర్లకు కేంద్ర బడ్జెట్‌లో మొండిచెయ్యి చూపి అన్యాయం చేసిందని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్‌పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.పార్వతీశం, ఎం.ఆదినారాయణమూర్తి విమర్శించారు. బడ్జెట్‌లో కేటాయింపులను నిరసిస్తూ అసోసియేషన్ ఆధ్వర్యాన ఇపిఎస్ పెన్షనర్లు నగరంలోని ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు దేశవ్యాప్తంగా 76 లక్షల మంది ఇపిఎస్ పెన్షనర్లలో సుమారు 36 లక్షల మందికి రూ.వెయ్యి లోపు, సుమారు 20 లక్షల మందికి రెండు వేల లోపు మాత్రమే పెన్షన్ వస్తోందని తెలిపారు. కరువు భత్యం లేదని, జీవితాంతం అదే పెన్షన్‌తో కుటుంబాలు ఏవిధంగా బతకాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 2014లో బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో కనీస పెన్షన్ రూ.మూడు వేలు, కరువు భత్యం ఇస్తామని హామీనిచ్చిందని, మూడోసారి అధికారంలోకొచ్చినా ఆ హామీని నేటికీ అమలు చేయలేదని విమర్శించారు.

ఇపిఎస్ పెన్షన్‌పై వేసిన కోషియర్ కమిటీ, హై పవర్ కమిటీ, పార్లమెంటరీ కమిటీలు పెంపుదలకు అనుకూలంగా నివేదికలు ఇచ్చినా అమలు చేయలేదన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇపిఎస్ పెన్షనర్లకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలని కోరారు. పెరుగుతున్న జీవన వ్యయంతో రూ.వెయ్యి పెన్షన్‌తో ఎలా బతకాలని ప్రశ్నించారు. కనీస పెన్షన్ రూ.తొమ్మిది వేలు, కరువు భత్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భార్యాభర్తలకు పూర్తిస్థాయి వైద్య సదుపాయం కల్పించాలని, రైల్వే రాయితీని పునరుద్ధరించాలన్నారు. ఎపిఎస్ ఆర్‌టిసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఎస్.ఆర్ శర్మ, జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.గోవర్ధనరావు నిరసనకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కోశాధికారి పి.సుధాకరరావు, కె.సూర్యారావు, ఎల్.అనంతరావు, సిహెచ్.సూర్యనారాయణ, పి.విష్ణుమూర్తి, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా సిఆర్‌జెడ్

ప్రజాభిప్రాయ సేకరణలో స్పష్టం చేసిన తీరప్రాంత ప్రజలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా సిఆర్‌జెడ్ (కోస్టల్ రెగ్యులేషన్ జోన్)ను అమలు చేయాలని తీర ప్రాంత ప్రజలు స్పష్టం చేశారు. జిల్లా కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ ప్లాన్ ఖరారుకు సిఆర్‌జెడ్ నోటిఫికేషన్ విడుదలపై తీర ప్రాంత ప్రజలు, అధికారులతో కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు అధ్యక్షతన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సదస్సును గురువారం నిర్వహించారు. సిఆర్‌జెడ్‌పై అభ్యంతరాలు, సూచనలు, సలహాలు తెలియజేయాలని వాటిని ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. పైడిభీమవరం వంటి ప్రదేశాల్లో కాలుష్యం కలిగించే పరిశ్రమలను అనుమతించడమే కాకుండా అలాంటి పరిశ్రమలకు కొత్త అనుమతులు ఇస్తున్నారని మానవ హక్కుల వేదిక నాయకులు కె.వి జగన్నాథరావు అన్నారు. దీనివల్ల కాలుష్యం సముద్రంలో కలిసి పర్యావరణానికి, మత్స్య సంపదను హాని కలిగిస్తుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఆ పరిశ్రమల మీద తగిన నియంత్రణ చేయాలని కోరారు. కోనాడ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పైడిభీమవరంలో కంపెనీలు ఏర్పాటు చేశారని, కొవ్వాడలో అణువిద్యుత్కేంద్రం ఏర్పాటు చేస్తున్నారని, వీటి వల్ల తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. మత్స్యకారులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఎ.లక్ష్మణరావు మాట్లాడుతూ పరిశ్రమల నుంచి కాలుష్య కారకాలను శుద్ధి చేయకుండా సముద్రంలోకి విడిచిపెడుతున్నారని చెప్పారు. దీనిపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యమన్నారు. జిల్లా నుంచి మత్స్యకారుల వలసలు ఆపేందుకు జెట్టీలు నిర్మించాలని కోరారు. సముద్ర తీర ప్రాంతాల్లో భూములను మత్స్యకారులకు ఉండాలని సూచించారు. కవిటి మండలానికి చెందిన పురుషోత్తం మాట్లాడుతూ ఇచ్ఛాపురం, సోంపేట, కవిటి కోస్టల్ ఏరియా అంతా రోడ్లు వేస్తే పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందన్నారు. గార మండలం బందరువానిపేట, మొగదలపాడుకు చెందిన మత్స్యకారులు మాట్లాడుతూ హార్బర్ లేనందువలన వలసలు పోతున్నారని, ఈ ప్రాంతంలో హార్బర్ నిర్మించాలని కోరారు. జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్స్యకారుల వలసలు ఆపడానికి, వారి జీవితాల్లో వెలుగు నింపే విధంగా సిఆర్‌జెడ్ ఉండాలన్నారు. కొత్తముక్కాంకు చెందిన యు.సన్యాసిరావు మాట్లాడుతూ సముద్ర తాబేళ్లు అంతరించిపోకుండా సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. జీరుపాలెంకు చెందిన నితిన్ మాట్లాడుతూ సిఆర్‌జెడ్‌లో బీచ్ కారిడార్ రోడ్డును గుర్తించాలని కోరారు. తీరప్రాంతంలో హోటళ్లు, రిసార్ట్స్ ఏర్పాటు చేస్తే పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు.

ఎచ్చెర్ల మండలానికి చెందిన సిహెచ్.సూర్యనారాయణ సిఆర్‌జెడ్‌లోని పలు అంశాలను ప్రస్తావించి వ్యతిరేకించారు. సముద్రానికి 50 మీటర్ల దూరంలో మత్స్యకార కార్యకలాపాలు చేసుకోవచ్చని, 500 మీటర్లు దాటిన తర్వాతనే టూరిజం, తదితర వాటిని నిర్వహించుకోవచ్చని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ సుభాన్ వివరించారు. టూరిజం ప్రాజెక్టుల వద్ద మత్స్యకార బోట్లు పెట్టుకునేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ అప్పికొండ రామారావు నాయుడు మాట్లాడుతూ సమావేశంలో వ్యక్తపరిచిన అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, అభ్యంతరాలు ఎటువంటి మార్పులు లేకుండా నివేదిక తయారు చేసి పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వశాఖకు పంపించనున్నట్లు తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ సుభాన్, చెన్నై నుంచి వచ్చిన కన్సల్టెన్సీ కరుణానిధి, యువరాజ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మత్స్యకారులకు వివరించారు. సమావేశంలో డిపిఒ వెంకటేశ్వరరావు, కొవ్వాడ డిప్యూటీ కలెక్టర్ ఎల్.లక్ష్మణరావు, మత్స్యశాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు, ఎఇఇ హరీష్, మత్స్యకార సంఘ నాయకులు, తీర ప్రాంత మండలాల గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఆర్‌ఒ గణపతిరావు

నగర అభివృద్ధికి ప్రణాళికలు

- విలీన గ్రామాల్లో తాగునీటికి రూ.106 కోట్లు
- మిర్తిబట్టి ఆధునీకరణకు రూ.40 కోట్లతో రీ టెండర్లు
- రూ.30 కోట్లతో సీవేజ్ ప్లాంట్ పూర్తికి ప్రణాళికలు
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

శ్రీకాకుళం నగర అభివృద్ధికి సాధ్యమైనన్ని ప్రణాళికలు సిద్ధం చేసి, ప్రత్యేక దృష్టిసారిస్తున్నట్లు కలెక్టర్, శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో పలు విభాగాల అధికారులతో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. నగరపాలక సంస్థలో విలీనమైన గ్రామాల్లో రూ.106 కోట్లతో మంచినీటి సరఫరా పనులను ప్రతిపాదించామని, వీటికి త్వరలోనే టెండర్లు పిలుస్తామన్నారు. మొదటి దశలో పాత్రునివలస, పెద్దపాడు గ్రామాల్లో రూ.24 కోట్లతో ఇంటింటికీ మంచి నీటిని సరఫరా చేసేందుకు టెండర్లు సిద్ధం చేశామని చెప్పారు. రానున్న మూడు నెలల్లో నగరపాలక సంస్థ మొత్తం డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేస్తామన్నారు. అందులో భాగంగానే మిర్తిబట్టికి రూ.40 కోట్లతో రీ టెండర్లు పిలవడం, సీవేజ్ ప్లాంట్ రూ.30 కోట్లతో తిరిగి పనులు ప్రారంభిస్తామన్నారు. పారిశుధ్య నిర్వహణ శతశాతం పక్కాగా చేపట్టాలన్నారు. డ్రైనేజీల నుంచి పూడిక తొలగింపు విషయంలో అలసత్వం వద్దని, 20 టన్నుల సామర్థ్యం గల మూడు టిప్పర్లను ఏర్పాటు చేసి, చెత్తను కాపులుప్పాడ పవర్ ప్లాంట్‌కు తరలించాలని చెప్పారు.

ఖాళీగా ఉన్న ప్రైవేటు సైట్ల యజమానులకు నోటీసులు పంపించి పొదలు తొలగించాలని, వాటికి ప్రహరీలు కట్టించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఖాళీ సైట్లకు పన్ను వసూలు చేయాలని చెప్పారు. ప్రాపర్టీ పన్ను మొండి బకాయిల వసూళ్లపై దృష్టిపెట్టాలని, నీటి పన్ను పూర్తిస్థాయిలో వసూలు చేసి అభివృద్ధి పనులకు వినియోగించుకోవాలని సూచించారు. నగరపాలక సంస్థకు ప్రతిరోజూ ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే వారికి, సిటిజన్ ఛార్టర్ ప్రకారం పని వెంటనే జరిగేలా చూడాలని ఆదేశించారు. శ్రీకాకుళం నగర సుందరీకరణ, రివర్ ఫ్రంట్ అభివృద్ధి, ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు, విహారానికి తగిన ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు, పబ్లిక్ హెల్త్ ఇఇ సుగుణాకరరావు, మున్సిపల్ ఇంజినీర్ గంగాధరరావు, ఇంజనీరింగ్, ప్లానింగ్, రెవెన్యూ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

కొత్తూరు మండలం కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 104 సర్వీస్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న డి.కిరణ్‌పై ఈనెల 11వ తేదీ నుంచి విధించిన అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్.సురేష్‌బాబు డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌పై 104 ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యాన జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయ ఆవరణలో 104 నిర్వహిస్తున్న అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ యాజమాన్య కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 104 ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, వాహనాల కండీషన్ కోసం పోరాటం చేసిన 104 ఉద్యోగుల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్‌పై అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ యాజమాన్యం కక్షసాధింపు చర్యలు చేపడుతోందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన పద్ధతులు పాటించాలని కోరితే యాజమాన్యం కక్ష కట్టిందన్నారు. గతంలోనూ ఈవిధంగా ఐదుగురిని అక్రమంగా తొలగించిందని తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను కలిసి అక్రమ సస్పెన్షన్‌ను రద్దు చేయాలని, అరబిందో యాజమాన్యం దుశ్చర్యలపై విచారణ జరిపించాలని కోరారు. కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకులు బి.మురళి, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా నాయకులు డి.సాయిప్రసాద్, 104 ఉద్యోగులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న 104 ఉద్యోగులు

ఇన్‌ఛార్జి ఆర్‌డిఒగా సుదర్శన్‌దొర

ప్రజాశక్తి - టెక్కలి

టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయానికి ఇన్‌ఛార్జి ఆర్‌డిఒగా సుదర్శన దొరను ప్రభుత్వం నియమించింది. సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటివరకు సబ్ కలెక్టర్‌గా పనిచేసిన నూరుల్ కమర్ ఉద్యోగోన్నతిపై ఇటీవల బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో సుదర్శన్ దొర ఇన్‌ఛార్జి ఆర్‌డిఒగా నియమితులయ్యారు. ఆయన కలెక్టరేట్‌లోని కె.ఆర్.ఆర్.సి విభాగంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు కార్యాలయ ఎఒ బి.నాగరాజు, తహశీల్దార్ బాలమురళీకృష్ణ, ఎంపిడిఒ, ఎంపిడిఒ వెంకటరమణ, సబ్ కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.



ఐసిడిటితో బిఆర్‌ఎయు ఒప్పందం

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

డ్రోన్ రంగంలో శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, సామాజిక అనుసంధాన అధ్యయనాల కోసం రోసిస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఇన్నోవేటివ్ సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీస్ (ఐసిడిటి-విశాఖ)తో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్శిటీ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఎంఒయు పత్రాలపై గురువారం సంతకాలు చేశారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎయు వైస్ ఛాన్సలర్ కె.ఆర్ రజని మాట్లాడుతూ ఇప్పటికే ఈ సంస్థ ఆంధ్రా విశ్వవిద్యాలయంతో ఒప్పందం చేసుకుని పలు అధ్యయనాలు చేపట్టిందన్నారు. బిఆర్‌ఎయు కుదుర్చుకున్న ఎంఒయు ద్వారా ఇక్కడి విద్యార్థులకు డ్రోన్, ఫ్లయిట్ రంగంలో శిక్షణ ఇచ్చేందుకు అవకాశం లభిస్తుందన్నారు. రోసిస్ సంస్థ సిఇఒ ఎస్.కె.వి సతీష్ మాట్లాడుతూ ఆరు రోజుల నుంచి 50 రోజుల వ్యవధి గల స్వల్పకాలిక శిక్షణా తరగతులను త్వరలో వర్శిటీలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ పూర్తి చేసిన వారు వ్యవసాయ, టెలికాం, భవన నిర్మాణాలు తదితర రంగాల్లో పనిచేసేందుకు అవకాశం లభిస్తుందన్నారు.

'అరసవల్లి'ని అభాసుపాలు చేయొద్దు

ఆలయ ఇఒ చంద్రశేఖర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రముఖ సూర్యదేవాలయం అరసవల్లిని అభాసుపాల్జేసే విధంగా తప్పుడు కథనాలు రాయొద్దని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.చంద్రశేఖర్ అన్నారు. ఆలయంలో అక్రమాలకు తావు లేదని, అంతా పారదర్శకంగా నిర్వహించేందుకు వీలుగా టెంపుల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ ద్వారానే ఇక్కడ కార్యకలాపాలన్నీ సాగుతాయని తెలిపారు. అరసవల్లి ఆలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వాస్తవాలను వక్రీకరించి ఒక పత్రిక కథనాలు రాయడం ఆలయ ప్రతిష్టను దెబ్బతీయడమే అవుతుందన్నారు. ఆలయంలో ప్రస్తుతం పరిపాలనా విభాగంలో ముగ్గురు రెగ్యులర్ ఉద్యోగులు మాత్రమే ఉన్నారని, 14మంది నాలుగో తరగతి ఉద్యోగులు ఉన్నారని వివరించారు. ఆలయ ఆదాయాన్ని బట్టి ఈ ఏడాది ఫిబ్రవరిలో స్థాయి పెంచినా, ఉద్యోగుల స్టాఫ్ ప్యాట్రన్ మార్చకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. గతంలో 48 మందిని కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన నియమించారని, దేవాదాయ శాఖ కమిషనర్ నుంచి నియామకాలకు అనుమతుల్లేకపోవడంతో వారి జీతాలు నిలుపుదల చేశారని వివరించారు. పనిచేసిన కాలానికి జీతాలు చెల్లించాలన్న ఆలోచనతో కమిషనర్‌కు నివేదించామని, అనుమతి రాగానే చెల్లిస్తామని చెప్పారు. ఆలయంలో సీనియర్ సహాయకులుగా పనిచేసిన కృష్ణమాచార్యులు కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయిస్తానని డబ్బులు వసూలు చేసినట్లు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో అతన్ని దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయానికి సరెండర్ చేసినట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై విశాఖ డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యాన విచారణ సాగుతోందన్నారు. తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత రెండు నెలల వ్యవధిలో ఆలయానికి రూ.1.73 కోట్ల ఆదాయం సమకూరినట్టు తెలిపారు. సిబ్బంది కొరత నేపథ్యంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.



మాట్లాడుతున్న ఇఒ చంద్రశేఖర్

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
E.A.157/2021 in E.P.No.17/2020 in O.S.No.185/1985.

Between:
Runkana Padmavathi ...Petitioner/D.Hr/Plaintiff
And:
Gokavalasa Kameswara Rao (Died) and others ...Respondents/J.Drs/Defendants

To:
Proposed parties:
1. **Smt. Gokavalasa Parvathi,** W/o late Kamesara Rao, R/o Kameswaripeta, hamlet of Lukalam in Narasannapeta Mandal, Srikakulam District.
2. **Gokavalasa Sivarama Krishna,** S/o late Kameswara Rao, Rest do...
3. **Smt. Gokavalasa Purnima,** W/o Dola Sai, D/o late Kamesara Rao, R/at Siripuram Village and Post, Santhakaviti Mandalam, Srikakulam District.
4. **Gokavalasa Symala,** D/o late Kameswara Rao, R/o Kameswaripeta, hamlet of Lukalam in Narasannapeta Mandal, Srikakulam District.,
5. Vakamulla Venkata Ramana, S/o late Rukminayya, Rest do...
6. **Vakamulla Latchumu Naidu,** S/o late Satyanarayana @ Satyam, Rest do...
7. **Vakamulla Dhilleswara Rao,** S/o late Swaminaidu, Rest do...
8. **Vakamulla Srirama Murthy,** S/o late Swaminaidu, rest do...
9. **Vakamulla Chakradhara Rao,** S/o late Rama Rao, rest do....
10. **Vakamulla Vamsivardhana Rao,** S/o late Rama Rao, Rest do...
11. **Isa Gajalakshmi,** D/o late Vakamulla Rama Rao, W/o Isa Adinarayana, rest do...
12. **Vakamulla Jairam Sivaprasad,** S/o late Seetha Ram, Rest do....

Take notice that the above named petitioner has filed the above application against the Respondent Nos. 1 to 12 herein and that the Petitioner praying that for adding you're necessary proposed parties and other allied reliefs. As such you are hereby summoned to appear in the above Court in person or by a pleader duly instructed and able to answer all material questions submitting to the above Petition on **05-08-2024 at about 10-30 A.m in** default of your appearance on that day the Petition will be heard and determined in your absence.

VULLAKULA KRISHNA RAO
SRI BHASKARA RAO GANGULA
ADVOCATES,
SRIKAKULAM, Cell: 8309502074

PUBLICATION

Whereas it is deemed necessary to inform general public about the circumstance that the legal heir certificate **No.1279/88/AC** dated 9-9- 1988 issue by the Mandal Revenue Officer, Ichapuram, Ichapuram Mandalam, Srikakulam Dist A.P. in pursuance to the death of Akada Dumuria the legal heir names mentioned as Akada Rukmini D/o late Akada Dumuriya and the name mentioned as Akada parasuram s/o late Akada Dumuriya. The legal heir certificate No. 70921203 dated 7-3- 2020 issued by the Tahsildar, Mandal Revenue Officer, Ichapuram, Ichapuram Mandalam, Srikakulam Dist, A.P the legal heirs names are mentioned as Vakada Mohini D/o late Akada Dumuriya and Vakada Balaram s/o late Akada Dumuriya. The legal heirs names Akada Rukmini D/o late Akada Dumuriya and VAkada Mohini D/o late Akada Dumuriya and that of Akada Parasuram S/o late Akada Dumuriya and Vakada Balaram S/o late Akada Dumuriya are the persons who are one and the same persons in Kothari village/Panchayat, Edupuram Post, Ichapuram Mandalam, Srikakulam Dist A.P. The legal heir name as Chatla Urvasi D/o late Dumuriya was not mentioned in the legal heir certificate No. 1279/88/AC dated 9-9-1988 after the death her father late Dumuriya as she was married and living with her family. But in the legal certificate No.70921203dated 7-3-2020 issued after the death of their mother Akada Yerramma the legal heir name as Chatla Urvasi D/o late Dumuriya was mentioned and that the discrepancy done or have been committed in both legal heir certificates is not the fault or mistake of the legal heirs of the deceased and in this event of eventuality and objections and now that Vakada Mohini D/o late Akada Dumuriya has applied for the family pension after the death of her mother Vakada Yerramma W/o late Akada Dumuriya at the office of Accountant General, Bhubaneswar, Odisha State for the release of finance benefits and if any from the public have any objection be kindly and relevantly informed within 7 days from the date of this publication.

N. RAMANAYYA REDDY
ICHAPURAM,
CALL: 9441348669

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE. (SENIOR DIVISION)SRIKAKULAM.
I.P.4/2022

Between :-
Baratam Usha Rani ... Petitioner.
And :- **Veepari Chakravarti and Others** ...Respondents

To.
R-15: Md. Shabanam Rajani, D/o. Bahudur Pedda Baratam street, SrikakulamTown & District.

పై నంబర్ **Insolvency Petition** లో పిటిషనరు ను **Insolvent person** గా **Declare** చేయమని పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసి వున్నారు. సదరు పిటిషన్ లో 15వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం **తే.06-08-2024 దీ కి వాయిదా అయి వున్నది** కావున వాయిదా నాడు **పగలు 10-30 గంటలకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించడమగునని యిందు మూలంగా తెలియ పరచడమైనది.

SUDHA SURYA RAO
KARANAM APPALANAIDU
ADVOCATES FOR THE PETITIONER.
SRIKAKULAM

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT KOTABOMMALI.
O.S. 17/2023

Between:
Namballa Vasudevamurthy @ Vasudevarao ---Plaintiff
And:
Hanumanthu Mohanarao ---Defendant

To,
Hanumanthu Mohanarao, S/o. late Anandarao, D.No. 4-1, Allada Village and Post, Jalumuru Mandal, Srikakulam Dist.

పై నెంబరు గల దావాలో మీరు ప్రతివాది అయి ఉన్నారు. సదరు దావాలో మీకు నోటీసు అమలు కొరకు **తే 01-8-2024ది** వాయిదా అయి ఉన్నది. కావున ఆ రోజున మీరుగాని, లేదా మీ తరపున న్యాయవాది గారి ద్వారా గాని **ఉదయం గం॥ 10-30ని॥**లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట హాజరు కావలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

D. NARASIMHA MURTY
ADVOCATE
KOTABOMMALI,
SRIKAKULAM DIST,

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT SRIKAKULAM
E.P.91/2022 in O.S.174/2018

Between:-
Smt. Usharani Dave ...Decree Holder/Plaintiff
And:-
Basa Satyam ...Judgment Debtor/Defendant

To,
Basa Satyam, S/o.Appayya, Hindu, aged about 49 years, R/at Pogakuvani peta Village, Vadada Post, Gara Mandal, Srikakulam District.

పై నంబరుగల అమలు పిటిషన్‌లో మీకు నోటీసులు కోర్టు ద్వారా ఎన్నిసార్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **తేదీ 08-08-2024 న ఉదయం: గం॥ 10-30 ని॥** లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కాబడి మీ వాదనలు తెలియజేసుకొనవలెను. లేనిచో సదరు దావా మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// BY ORDER OF THE COURT //

KANCHARAPU VENKATA RAMANA
ADVOCATE,
SRIKAKULAM, MOBILE: 9391380955

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT SRIKAKULAM
E.P.92/2022 in O.S.175/2018

Between:-
Smt. Lakshmi Kumari Dave ...Decree Holder/Plaintiff
And:-
Basa Satyam ...Judgment Debtor/Defendant
To,
Basa Satyam, S/o.Appayya, Hindu, aged about 49 years, R/at Pogakuvani peta Village, Vadada Post, Gara Mandal, Srikakulam District.

పై నంబరుగల అమలు పిటిషన్‌లో మీకు నోటీసులు కోర్టు ద్వారా ఎన్నిసార్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **తేదీ 08-08-2024 న ఉదయం: గం॥ 10-30 ని॥** లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కాబడి మీ వాదనలు తెలియజేసుకొనవలెను. లేనిచో సదరు దావా మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// BY ORDER OF THE COURT //

KANCHARAPU VENKATA RAMANA
ADVOCATE,
SRIKAKULAM, MOBILE: 9391380955

ప్రజాశక్తి
www.prajasakti.com



వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

117 జిఒను రద్దు చేయాలి

ప్రజాశక్తి- కొత్తూరు

పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు సత్వరమే పరిష్కరించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బోడ శ్రీను డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంఇఒలు సిహెచ్.గోవిందరావు, ఎన్.శ్రీనివాసరావులను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన విద్యారంగం సంస్కరణల ఫలితంగా రాష్ట్ర విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల విశ్వాసం సడలిపోతుందని పేర్కొన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అయిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరారు. జిఒ 117 రద్దు చేసి ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఒకే పాఠశాలలో కొనసాగించాలన్నారు. హై స్కూల్‌లో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలను కొనసాగించాలన్నారు. ఈయనతో పాటు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండలరావు, విజయకుమార్ ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ భరత్ నాయక్

తుపాను షెల్టర్ల పరిశీలన

సోంపేట : మండలంలోని గొల్లవూరు, రామయ్యపట్నం పంచాయతీల్లోని తుపాను షెల్టర్లను ఆర్‌డిఒ భరత్ నాయక్ గురువారం పరిశీలించారు. మత్స్యకార గ్రామాల్లోని ప్రజలను కలిసి ఇటీవల కురిసిన వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ విజయకుమార్, ఆర్‌ఐ రవికుమార్, సర్పంచ్ పి.ఈశ్వరరావు, ఎంపిటిసి ప్రతినిధి రేఖారావు, వెలుగు సిఎఫ్‌లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధులు బహిష్కరణ

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

కొత్త క్రిమినల్ చట్లాను వ్యతిరేకిస్తూ... బార్ అసోసియేషన్ న్యాయవాదులు రెండు రోజుల పాటు విధులు బహిష్కరిస్తూ తీర్మానం చేశారు. ఇందులో భాగంగా గురువారం విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎన్.రమణయ్యరెడ్డి, ఎన్.వి.ఎస్.రంగారావు, దేవరాజురెడ్డి, దక్కత కృష్ణమూర్తిరెడ్డి, సీతయ్యరెడ్డి, మనోజ్‌కుమార్, సామంత రామారావు భైరాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

అంధకారంలో అండర్ టన్నల్ రహదారి

ప్రజాశక్తి- ఆమదాలవలస



చీకటిమయంగా ఉన్న అండర్ టన్నల్ రహదారి

విద్యుత్ దీపాలు లేక గడచిన కొద్ది రోజులుగా అంధకారంలో రైల్వే అండర్ టన్నల్ రహదారి ఉండడంతో ద్విచక్ర వాహనదారులు, ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని చర్చి ఎదురుగా ఉన్న అండర్ టన్నల్ రహదారి గుండా మెట్టక్కివలస, బి.ఆర్.నగర్ గేటు, శ్రీకాకుళం వెళ్లే వాహనదారులు రాత్రిపూట విద్యుత్ దీపాలు లేకపోవడంతో ప్రయాణం చేయడానికి భయపడుతున్నారు. రహదారి చీకటిమయం కావడంతో కుక్కలు అక్కడకు చేరుకొని రాకపోకలు సాగించే వాహనదారులపై విరుచుకు పడుతున్నాయని పలువురు చెబుతున్నారు. అలాగే రాత్రి పూట చీకటిగా ఉండడంతో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. గతంలో రెండు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసారని అవి మూలకు చేరడంతో రైల్వే అధికారులు పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు వాహనదారుల ఇబ్బందులను గుర్తించి అండర్ టన్నెల్‌లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

అమరావతి రైతుల త్యాగం మరువలేనిది

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్



జగపతిని సన్మానిస్తున్న అమరావతి రైతులు

నవ్యాంధ్ర రాష్ట్ర రాజధాని నిర్మాణానికి అమరావతి రైతులు 33వేల ఎకరాల పంట భూములను అందించారని వారి త్యాగం మరువలేనిదని మాజీ ఎంపిపి గొండు జగపతి అన్నారు. అమరావతి రైతులు గురువారం అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించారు. రైతులకు బాసటగా నిలిచిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ సూచన మేరకు ఆయన తండ్రి, మాజీ ఎంపిపి గొండు జగపతి, టిఎన్‌ఎస్‌ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి గిరిజాశంకర్‌లు అమరావతి రైతులకు సాదరంగా స్వాగతం పలికారు. ఆలయ సందర్శన అనంతరం జగపతి మాట్లాడుతూ అమరావతి రైతులు ఎంతో ఇబ్బందులు పడి మూడు పంటలు పండే పంట భూములను రాజధాని నిర్మాణానికి అందించారన్నారు. రాష్ట్ర ప్రజలు అమరావతి రైతుల త్యాగాలకు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలిపారు. 2019లో జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాజధానిగా అమరావతి అభివృద్ధి చెందుతుందని రైతులంతా ఆకాంక్షించారని, అయితే ఆ ఐదేళ్లు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నియంతృత్వ పాలన సాగించారన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్నారు. వారితో పాటు టిడిపి నాయకులు ఉంగటి రమణ తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత ఆడిట్ తప్పనిసరి

ప్రజాశక్తి- ఆమదాలవలస



రికార్డులను పరిశీలిస్తున్న ధనలక్ష్మి

స్వయం శక్తి సంఘాలు ఏ అవసరం కోసం రుణాలు వాడుతున్నారు, వాడుకున్న అప్పులతో ఏయే కార్యక్రమాలు నిర్వహణ చేస్తున్నారు, పుస్తక నిర్వహణ సక్రమంగా ఉన్నది లేనిది, తీర్మానాలు సరిగా రాసుకున్నది, లేనిది తెలుసుకొనేందుకు అన్ని సంఘాలకు అంతర్గత ఆడిట్ తప్పనిసరిగా చేయించాలని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి సిబ్బందికి సూచించారు. గురువారం మండలంలోని బొబ్బిలిపేట గ్రామ సంఘం అధ్యక్షురాలు పైడి వనజాక్షి ఆధ్వర్యంలో సంఘాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్త్రీనిధి, సిఐఎఫ్, ఉన్నతి పథకం ద్వారా తీసుకున్న రుణాలతో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. అప్పులను తిరిగి చెల్లించేటప్పుడు ప్రతి సంఘం తప్పనిసరిగా నెలవారి రసీదులు పొందాలన్నారు. ఒక సంఘం కట్టిన డబ్బులను ఇంకో సంఘానికి తప్పుగా నమోదు చేస్తే సంబంధిత సిబ్బందిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. వ్యక్తిగతంగా ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న సంఘ సభ్యులకు ఉమెన్ లెడ్ ఎంటర్ ప్రైజస్ కింద బ్యాంకులు రుణాలను అందిస్తారని వీటిని సంఘ సభ్యులందరూ సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో క్లస్టర్ కో-ఆర్డినేటర్ సుభద్ర, విఒఎ గొండు శ్యామల, గ్రామ సంఘం ప్రతినిధులతో పాటు స్వయం శక్తి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



కొబ్బరి మొక్కలను పంపిణీ చేస్తున్న నాయకులు

ఉద్యాన పంటలకు తోడ్పాటు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ఉద్యాన పంటలకు ప్రభుత్వం ప్రభుత్వ తోడ్పాటు అందిస్తుందని, వీటిని అభివృద్ధి చేసుకుని రైతులు రాబడి పెంచుకోవాలని మాజీ ఎంపిపి మద్దిల చిన్నయ్య, టిడిపి మండల అధ్యక్షుడు సూరాడ మోహనరావు అన్నారు. మండలంలోని రెయ్యిపాడులో కొబ్బరి పునరుద్ధరణ పథకంలో భాగంగా లబ్ధిదారులకు గురువారం కొబ్బరి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదాయం లేని చెట్లను తొలగించి వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటే కార్యక్రమం ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. దీనికోసం సుమారు రూ.1.20 కోట్లు వెచ్చించి 125 మంది రైతులకు 3,500 కొబ్బరి మొక్కలు పంపిణీ చేపడుతున్నట్లు ఉద్యాన వనశాఖ అధికారి కె.సునీత తెలిపారు. తోట నిర్వహణకు ప్రభుత్వం రైతు ఖాతాల్లో ఇప్పటికే కొంత సొమ్ము జమ చేసిందని అన్నారు. ప్రతిఆరు నెలలకు ఉద్యాన శాఖ సిబ్బంది తోటలను సందర్శించి మొక్కల పెరుగుదలను పరిశీలించి జియో టేకింగ్ చేస్తారని చెప్పారు. ఇచ్చిన మొక్కల్లో 75 శాతం బతికించి బాగా పెరిగేలా చేసిన రైతులకు రెండో ఏడాది నిర్వహణ ఖర్చులు ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బచ్చల ధర్మారావు, ఎంపిటిసి శూల చిట్టిబాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు కొనారి మల్లేశ్వరరావు, టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి కణితి సురేష్ పాల్గొన్నారు.



నూరుల్ కమర్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

సబ్ కలెక్టర్‌కు వీడ్కోలు

టెక్కలి: టెక్కలి సబ్‌కలెక్టర్‌గా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్లిన నూరుల్ కమర్‌ను కార్యాలయ ఉద్యోగులు బుధవారం సన్మానించి వీడ్కోలు పలికారు. గతేడాది డిసెంబరు 5న బాధ్యతలు స్వీకరించిన నూరుల్ కమర్ హయాంలో సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టుకు సంబంధించి రోడ్డు నిర్మాణానికి భూసేకరణలో కీలకపాత్ర పోషించారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో టెక్కలి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఎఒ బి.బి.నాగరాజు, కార్యాలయ ఉద్యోగులు పి.సి.నంద, పద్మావతి, సి.సి.ప్రసాద్ పాల్గొన్నారు.

తాగునీరు ఇప్పించాలని వినతి

నందిగాం : స్థానిక ఎస్‌సి కాలనీలో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని సిపిఎం నాయకులు ఎం.దాలయ్య, టి.యశోద, ఎ.మహాలక్ష్మి తెలిపారు. ఈ మేరకు ఎంపిడిఒ టి.రాజారావుకు గురువారం కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం తాగునీటి కుళాయి మరమ్మతులకు గురైందని, అప్పటి నుంచి నీటికి అవస్థలు పడుతున్నామని అన్నారు. బిందెడు నీటి కోసం దూరం ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తోందని వాపోయారు. మరమ్మతులు చేపట్టి నీటిని అందించాలని కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

లారీ డ్రైవర్‌కి గాయాలు

ప్రజాశక్తి- లావేరు



గాయపడిన షేక్ మహ్మద్

మండలంలోని సుబద్రపురం కూడలి జాతీయ రహదారి ఫ్లైఓవర్‌పై గురువారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది ఈ ప్రమాదంలో కర్నాటకకు చెందిన వ్యాన్ డ్రైవర్ షేక్ మహ్మద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న ఐషర్ వ్యాన్ సుబద్రపురం సమీపంలో ఫ్లైఓవర్‌పై రెహ వాటర్ ప్లాంట్ సమీపంలోకి వచ్చేసరికి ముందు వెళ్తున్న లారీని వ్యాన్ అదుపు తప్పి ఒక్కసారిగా వెనుకవైపున బలంగా ఢీకొనడంతో వ్యాన్ క్యాబిన్ ఇంజిన్ మొత్తం దగ్గరగా చుట్టుకుపోయింది. డ్రైవర్ వ్యాన్ క్యాబిన్, స్టీరింగ్ మధ్యలో ఇరుక్కుపోయాడు. దీంతో రెండు కాళ్లు నుజ్జునుజ్జయి తీవ్ర రక్తం కారుతూ అహకారాలు చేసాడు. స్థానికులు, తోటి లారీల డ్రైవర్లు వేరే లారీకి తాళ్లు కట్టి లాగి డ్రైవర్‌ను అతికష్టం మీద వెలుపలకు తీశారు. తీవ్రంగా గాయపడిన షేక్ మహ్మద్‌ను 108 సిబ్బంది ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. హైవే లావేరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరణ చేశారు. లావేరు పోలీసులు కేసు నమోదు చేస్తామని తెలిపారు.

పశువుల వ్యాపారులపై ఫిర్యాదు

కొత్తూరు : మండలంలోని వసపకు చెందిన జి.పకీరు పశువుల వ్యాపారులపై గురువారం ఫిర్యాదు చేశారని ఎస్ఐ ఎ.అహ్మద్ తెలిపారు. విజయనగరం జిల్లా రేగిడిఆమదాలవలస మండలానికి చెందిన పశువులు వ్యాపారులు కందుకూరి గోవిందరావు, సత్యనారాయణ, శ్రీనులకు 2021లో రూ.1.4 లక్షలకు గేదెలు అమ్మకాలు చేపట్టారని అన్నారు. ఆ సమయంలో రూ.పది వేలు ఇచ్చి అడ్వాన్స్ ఇచ్చి మిగతా తరువాత ఇస్తామని చెప్పారని అన్నారు. అప్పటి నుంచి డబ్బులు అడుతుంటే అదిగో ఇస్తాం, ఇదిగో ఇస్తామని వాయిదా వేస్తూ... రావడంతో పకీరు వారిపై ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



కాలువను పరిశీలిస్తున్న నాయకులు

అభివృద్ధి పనులకు చర్యలు

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ జంటపట్టణాల్లో మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న ముత్యాలమ్మ కోనేరు, నెహ్రూ పార్కు అభివృద్ధికి అధికారులు చర్యలు చేపట్టారు. చైర్మన్ బల్ల గిరిబాబు, టిడిపి నాయకులు వజ్జ బాబూరావు, సప్ప నవీన్, కమిషనర్ జి.నాగేంద్రకుమార్ కోనేరును గురువారం పరిశీలించారు. చేయాల్సిన అభివృద్ధి పనులపై ఇంజినీరింగ్ అధికారులతో చర్చించారు. ఎర్ర చెరువు, వర్షం నీరు కాలువ ద్వారా వృథాగా పోకుండా దీన్ని చెరువులోకి మళ్లించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. చెరువులో పూడికలు తొలగించడంతో పాటు పార్కు చుట్టూ కంచె నిర్మాణం, మొక్కల పెంపకంపై చర్చించారు. పార్కు అభివృద్ధికిలోకి వస్తే సందర్శకులకు మేలు చేసినట్లవుతుందని టిడిపి నాయకులు వ్యాఖ్యానించారు. కార్యమ్రకంలో డిఇఇ కనకరాజు, ఎఇ అవినాష్, డబ్బీరు నాగు, ప్రేమ్ పాల్గొన్నారు.

డిజిపిని కలిసిన శిరీష




డిజిపితో ఎమ్మెల్యే శిరీష

పలాస : రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావును ఎమ్మెల్యే గౌతు శిరీష గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు చేసిన అరాచకాలను డిజిపి దృష్టికి తీసుకెళ్లారు. పలాస నియోజకవర్గం ప్రశాంతంగా ఉండేలా చూడాలని కోరారు.

ముమ్మరంగా ఆధార్ నమోదు

ప్రజాశక్తి- పొందూరు

మండలంలో పలు గ్రామ సచివాలయాల్లో చేపడుతున్న ఆధార్ నమోదు కార్యక్రమాన్ని గురువారం ఎంపిడిఒ సిహెచ్ సూర్యనారాయణ పరిశీలించారు. మండలంలోని తండ్యాం, కృష్ణాపురం, లైదాం, ధర్మపురం, తోలాపి గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాల్లో గల 0 నుంచి 5 సంవత్సరాలు గల చిన్నారులతో పాటు, ఆధార్‌లో మార్పులు, చేర్పులు చేసుకోవాలనుకునేవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.



తండ్యాంలో చేపడుతున్న ఆధార్ నమోదు

మురుగునీటి శుద్ధి కర్మాగారం ఏర్పాటుపై అభ్యంతరం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం



డిటికి వినతిపత్రం అందజేస్తున్న వార్డు వాసులు

మున్సిపాలిటీ పరిధిలోని రత్తకన్న 18 వార్డు పరిధిలో ప్రభుత్వం నిర్మించనున్న మురుగునీటి శుద్ధి కర్మాగారం దూరంగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ రమేష్, డిటి గురుప్రసాద్‌లను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ చిడిపోతు జగన్నాయకులు మాట్లాడుతూ గ్రామానికి శివారు ప్రాంతాల్లో ఎక్కడైనా నిర్మించుకోవాలని కోరారు. వినాయక యువజన సంఘానికి కేటాయించిన స్థలం నిర్మాణం చేపట్టవద్దని తెలిపారు. గతంలో బీర్లంగి రోడ్డు పడమర వైపు ఉన్న ఖాళీ స్థలం 0.36 సెంట్లు మెట్టు భూమి సర్వే నంబరు 430/2 ఉందని అన్నారు. ఆ ఖాళీ స్థలంలో వినాయక యువజన సంఘానికి 1996లో పట్టా ఇచ్చారని తెలిపారు. ఆ స్థలంలో కళ్యాణ మండపం నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్న సమయంలో ప్రభుత్వం కర్మాగారం నిర్మాణానికి తలపెట్టడం దారుణమని అన్నారు. ప్రభుత్వం కర్మాగారం నిర్మాణం మరోచోటకు తరలించాలని విన్నవించారు. కార్యక్రమంలో సీతయ్యరెడ్డి, సి.పి.రెడ్డి, చంద్రయ్యరెడ్డి, దేవరాజు, భీమయ్య పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు



టెక్కలి రూరల్ : మానవహారం నిర్వహిస్తున్న నాయకులు

పొందూరు: మాదకద్రవ్యాల వినియోగంతో విద్యార్థులు తమ బంగారు భవిష్యత్ నాశనం చేసుకోరాదని ఆమదాలవలస సిఐ దివాకర్ యాదవ్ అన్నారు. స్థానిక సిస్టమ్ కళాశాలలో గురువారం మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో యువత, విద్యార్థులు గంజాయి, డ్రగ్స్‌కు అలవాటుకు దూరంగా ఉండాలని కోరారు. ఇటువంటి వాటికి బానిసగా మారినట్లయితే అసాంఘిక కార్యకలాపాలకు అలావాటై జీవితం అంధకారం మైపోతుందని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి మాదకద్రవ్యాల వినియోగం వలన జరిగే నష్టాలను, దుష్ఫలితాలను గ్రహించాలని కోరారు. ఈయన తో పాటు ఎస్ఐ వెంకటరమణ, కరస్పాండెంట్ మొదలవలస మోహనరావు, హెచ్‌సి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల బారినపడకుండా ప్రభుత్వం నియంత్రించాలని ఎఐవైఎఫ్ నాయకులు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు టెక్కలి ఇందిరా గాంధీ కూడలి వద్ద గురువారం మానవహారం చేపట్టారు. గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థులతో కలిసి నినాదాలు చేశారు. కార్యక్రమంలో యుగంధర్, విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఎఎస్‌ఐకి డిజిపి ప్రశంస

పొందూరు: పొందూరు పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న రేణుక డిజిపి ద్వారకా తిరుమలరావు నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు. విధుల్లో చూపిన ప్రతిభకు ప్రశంసలు అందుకున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో డిజిపి నుంచి వచ్చిన ప్రశంసాపత్రాన్ని ఆముదాలవలస సిఐ దివాకర్ యాదవ్ గురువారం రాత్రి ఎఎస్ఐ రేణుకకు అందించారు. ప్రశంసాపత్రాన్ని పొందిన రేణుకను సిఐ, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఇ.వి.రమణ, ఎఎస్ఐ సువ్వారి రామచంద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రశంసపత్రాన్ని అందజేస్తున్న సిఐ దివాకర్ యాదవ్

అగ్రికల్చర్ అసిస్టెంట్ సస్పెన్షన్

సరుబుజ్జిలి : విధి నిర్వహణలో అలసత్వం కారణంగా సరుబుజ్జిలి మండలం రొట్టవలస గ్రామ సచివాలయంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కె.దుర్గారావును విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు వ్యవసాయ అధికారి బి.పద్మనాభం ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గారావు విధులకు మద్యం తాగి హాజరవుతూ రైతులకు ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు రైతులు ఫిర్యాదు చేశారని అన్నారు. వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విచారణ నిర్వహించి వ్యవసాయ శాఖ జెడికి ఇచ్చిన నివేదిక ప్రకారం ఆయనను సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వులు అందినట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

కొత్తూరు : స్థానిక సబ్‌స్టేషన్ 33/11 కెవి నుంచి మెట్టూరు వెళ్లే 11 కెవి ఫీడర్ వరకు శుక్రవారం విద్యుత్ నిర్వహణ పనులు నిమిత్తం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఎఇ జి.శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మెట్టూరు, గుణభద్ర, నీలకంఠపురం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

కవిటి: మండలంలోని 11 కెవి భైరిపురం ఫీడర్‌లో మరమ్మతులు కారణంగా శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇఇ జి.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 11కెవి లైన్ మైంటేనెన్స్ పనులు, చెట్లు కొమ్మలు తొలగించనున్న నేపథ్యంలో భైరిపురం, డి.జి.పుట్టుగ, నెలవంక, కపాసుకుద్ది పంచాయతీ పరిధిలోని గ్రామాలకు, వ్యవసాయ సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని అన్నారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఇచ్ఛాపురం : పట్టణంలోని ఆస్పత్రి రోడ్డు, రథంవీధి, కార్జీ వీధి, మంగళశారంపేట, మండలంలోని డొంకూరు, కేసుపురం, తిప్పినపుట్టుక, మండపల్లి పంచాయతీల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఇఇ ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

రణస్థలం : ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయుట నిమిత్తం లైన్లకు అడ్డుగా ఉన్న చెట్లు కొమ్మలు తొలగించుటకు, మరమతులు చేయుటకు 33/11 కెవి సబ్‌స్టేషన్ పరిధిలో గల జె.ఆర్.పురం, దిగువ రణస్థలం, గరికపాలెం, బావరాజుపాలెం, దాన్నానపేట, గొల్లపేట తదితర గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని విద్యుత్‌శాఖ ఇఇ ఎస్.బయ్యన్నాయుడు ప్రకటనలో తెలిపారు. ప్రజలు సహరించాలని కోరారు.

'లంపి' నియంత్రణకు టీకాలు తప్పనిసరి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి



మందస : టీకా వేస్తున్న పశువైద్యాధికారి శ్రీకాంత్

పాడిరైతులు వర్షాకాలంలో పశువులకు సోకే ముద్దశర్మ, లంపి వ్యాధి నియంత్రణకు టీకాలు తప్పని సరిగా వేయించాలని కురుడు పశు వైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని తిలారు పశువైద్యాధికారి ఎం.ప్రజ్ఞచైతన్యతో కలిసి కురుడు, బావజీపేట, యరకయ్యపేట, తులసిపేట, రేగులపాడు, కొత్తపేట, రామమూర్తిపేట గ్రామాల్లో 648 పశువులకు గురువారం నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ టీకాలు నాలు మసాలు వయసు పైబడిన దూడలు నుంచి అన్ని పశువులకు టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ కె.ముకుందరావు, సంతోష్, రోహిత్, పశుసంవర్ధక సహాయకులు కె.వెంకటేష్, జె.శంకర్, కె.పద్మ, కె.ధర్మారావు, పి.నారాయణలు పాల్గొన్నారు.

మందస : పశువులకు లంపీ స్కిన్ వ్యాధి నియంత్రణఖు టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్ అన్నారు. మందసలో పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. కార్యక్రమంలో సిబ్బంది ధర్మేంద్ర, హరికృష్ణ, పురుషోత్తం పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: మండలంలోని నైరలో గురువారం సర్పంచ్ అరవల రామ్ ప్రతాప్ ఆధ్వర్యంలో పశువులకు లంపి స్కిన్ నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పశువులకు ఈ టీకాలను వేయించుకోవాలని సూచించారు. తమ చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలను కోరారు. వంద పశువులకు టీకాలను వేశారు. కార్యక్రమంలో అరవల రవీంద్ర, కర్రీ కృష్ణమోహన్, పశు వైద్య సిబ్బంది ఎస్.స్వాతి, ఎన్.అర్జున్, ఎ.అజిత్, కె.మోహన్, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మణి

విధిగా హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి అన్నారు. గురువారం కోర్టు అవరణలో హెల్మెట్ వాడకంపై న్యాయవిజ్ఞాన సదస్సులో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్మెట్ తలకు లేకపోవడం వలన ప్రమాదాలకు గురైనప్పుడు తలకు తీవ్ర గాయాలై మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. రక్షణ లేని ప్రయాణం ప్రమాదకరమని ప్రతిఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. హెల్మెట్‌ను ధరించడం బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలన్నారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎజిపి సీపాన గోవిందరావు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పైడి వరహానరసింహం, న్యాయవాదులు బొడ్డేపల్లి మోహనరావు, తమ్మినేని అన్నం నాయుడు, అన్నెపు సత్యం, గురుగుబెల్లి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుడు మృతి

ప్రజాశక్తి- లావేరు

మండలంలోని చిన్నమురపాకకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు సిరిపురపు అయ్యప్పల నాయుడు (72) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఉదయం మృతి చెందారు. అయ్యప్పల నాయుడు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేశారు. పొందూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా, జిల్లా టెలికాం సభ్యునిగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పనిచేశారు. మండల వ్యవస్థ వచ్చిన సమయంలో మండల కేంద్రం ఏర్పాటు సమయంలో లావేరు తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల నూతన భవనాలు నిర్మాణం అయ్యప్పల నాయుడు సివిల్ కాంట్రాక్టర్‌గా నిర్మాణం చేపట్టారు. మండల కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారు. మాజీ మంత్రులు గొర్లె శ్రీరాములునాయుడు, ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణలతో అత్యంత సన్నిహితంగా ఉంటూ మండల కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించారు. వైసిపి ఆవిర్భవించిన తరువాత కాంగ్రెస్ పార్టీని వీడి వైసిపిలో చేరారు. ఆయనకు భార్య దమయంతి, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్దకుమారుడు రాంబాబు చిన్నమురపాక ఎంపిటిసిగా పనిచేస్తున్నారు.

మాజీ ఎమ్మెల్యే కిరణ్ కూమార్ నివాళి

అయ్యప్పల నాయుడు మృతి వార్త తెలుసుకున్న ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ గ్రామానికి చేరుకొని మృతదేహం వద్ద పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈయనతో పాటు ఎంపిపి ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెసిఎస్ ఇన్‌ఛార్జి మీసాల శ్రీనువాసరావు, జెడ్‌పిటిసి సీతంనాయుడు, మాజీ ఎంపిపి దన్నాన రాజీనాయుడు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు బురాడ చిన్నారావు, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మృతదేహం వద్ద నివాళ్లర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



ఎస్‌పిని కలిసిన లయన్స్ ప్రతినిధులు

లయన్స్ క్లబ్ సెంట్రల్ సేవలు ప్రశంసనీయం

ఎస్‌పి మహేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

లయన్స్ క్లబ్ సెంట్రల్ సేవలు విస్తృతం కావాలని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మహేశ్వర రెడ్డి అన్నారు. జిల్లా నూతన ఎస్‌పిని లయన్స్ క్లబ్ సెంట్రల్ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అధ్యక్షులు బొడ్డేపల్లి సురేష్ వివరించారు. ఎస్‌పి మాట్లాడుతూ నిత్యసేవల్లో భాగంగా మీరు చేస్తున్న సేవలు అమోఘమని, వర్షాకాలంలో ఎక్కువ మొక్కలు నాటే కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టడం మంచి ఆలోచనన్నారు. ఎస్‌పిని కలిసిన వారిలో పొన్నాడ రవి కుమార్, మెంటార్ నటుకుల మోహన్, దేవ భూషణం,సెక్రటరీ డా. పైడి సింధుర తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామారావు

నేడు కార్గిల్ దివస్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

కార్గిల్ దివస్ సందర్భంగా ఈనెల 26న ఆర్ట్స్ కళాశాల మైదానంలో మాజీ సైనికుల ఆధ్వర్యాన రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ పైడి రామారావు, ప్రెసిడెంట్ ఎస్.నారాయణమూర్తి తెలిపారు. ఈ మేరకు గురువారం విలేకర్లతో వారు మాట్లాడారు. ఎన్‌సిసి విద్యార్థులు, యువత, మాజీ సైనికులు ఈ కార్యక్రమంలో హాజరవుతారని వివరించారు. రక్తం కొరతను దృష్టిలో ఉంచుకుని శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ సనపల రామారావు, జనరల్ సెక్రటరీ చౌదరి అమ్మజీరావు, సభ్యులు పైడి మధుసూదనరావు, ఎవియన్ మూర్తి, కామేశ్వరరావు, భాస్కరరావు, కె.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న కృష్ణారెడ్డి

కృష్ణారెడ్డికి సరస్వతి అవార్డు

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురానికి చెందిన కళాకారుడు ఆశి కృష్ణారెడ్డి సంప్రదాయ సంగీత కళాకారులు అవార్డు అందుకున్నారు. నృత్యమాల నాట్య కళ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యాన సిరి ఆర్ట్ అకాడమీ నిర్వహణలో బోనాల ఉత్సవాలు సందర్భంగా ఆల్ ఇండియా లెవెల్ డాన్స్ ఉత్సవాలు 2024ను హైదరాబాద్ రవీంద్రభారతి వేదికలో బుధవారం నిర్వహించారు. నాట్యమయూరి జ్ఞాన సరస్వతి అవార్డుల్లో కూచిపూడి భరతనాట్యం జానపదం పేరని ఆంధ్రా నాట్యం సంగీతం బోనాల జానపదం వివిధ కళాల్లో ఎపి, తెలంగాణ తమిళనాడు, యుపి రాష్ట్రాల నుంచి 500 మంది కళాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురానికి చెందిన కృష్ణారెడ్డి గాత్ర కచేరిలో జ్ఞాన సరస్వతి అవార్డులు అందుకున్నారు.



మొక్కలను నాటుతున్న ప్రిన్సిపాల్ భీమేశ్వరరావు

మొక్కలతోనే భావితరాల మనుగడ

నౌపడ : భావితరాల మనుగడకు వృక్ష సంపద పరిరక్షించుకోవడం మనందరి బాధ్యతని నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిరిపురం భీమేశ్వరరావు అన్నారు. స్థానిక కళాశాల ప్రాంగణంలో జాతీయ సేవా పథకం యూనిట్ ఆధ్వర్యాన గురువారం మొక్కలను నాటారు. అనంతరం మొక్కల సంరక్షణ, అవశ్యకతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డి.తిరుమలరావు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహశీల్దార్ లక్ష్మి

మహిళలకు అండ

కవిటి: తాము పనిచేసే ప్రదేశాల్లో మహిళలకు లైంగిక వేధింపుల నుంచి కచ్చితంగా రక్షణ ఉండాలని తహశీల్దార్ లక్ష్మి, ఐసిడిఎస్ సిడిపిఒ నాగరాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యాన పోష్ కమిటీలను గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనిప్రదేశాల్లో మహిళల రక్షణే లక్ష్యంగా మండలంలో 10 పోష్ కమిటీలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మహిళల హక్కుల పరిరక్షణలో భాగంగా పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధించేలా 2013లో ప్రభుత్వం చట్టం చేసిందని గుర్తు చేశారు. అందులో భాగంగానే ఈ కమిటీలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కమిటీల్లో ఉన్న స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు, ఎన్‌జిఒ సభ్యులు గ్రామస్థాయి నుంచి మహిళలు రక్షణకు పూర్తిస్థాయిలో కృషి చేస్తారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి, ఎంఇఒ ధనుంజయ మజ్జి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పి.పల్లవి, జి.కృష్ణవేణి, జె.లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

217 జిఒ రద్దుతో మత్స్యకారుల్లో ఆనందం



ధనరాజ్

వజ్రపుకొత్తూరు: జిఒ 217 రద్దుతో మత్స్యకారుల్లో ఆనందం వెల్లివెరిసిందని టిడిపి కూటమి నాయకుడు, జిల్లా మత్స్యకార విభాగం కన్వీనర్ గుంటు ధనరాజ్ అన్నారు. మండలంలోని పూండిలో గురువారం విలేకరులతో మాట్లాడారు." 217 జిఒతో గత ప్రభుత్వం మత్స్యకారులను అన్యాయం చేసిందని అవేదన వ్యక్తం చేశారు. ఈ జిఒ ద్వారా చెరువుల్లో చేపలు పట్టడానికి టెండర్లు పిలిచేవారన్నారు. టెండర్లు దక్కించుకున్న వారికే చేపలు పట్టుకునే హక్కు లభించేదని పేర్కొన్నారు. దీంతో మత్స్యకారులకు సొంత ఊరిలోనే చేపలు పట్టుకునే అవకాశం లేకుండా గత ప్రభుత్వం చేసిందని దుయ్యబట్టారు. మత్స్యకారులు ఉనికికి, ఉపాధికి భంగం కలిగించే జిఒ రద్దు చేసిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

జగన్ మానసిక స్థితి మారలేదు



మాట్లాడుతున్న తెలుగు శక్తి అధ్యక్షుడు రామ్

ప్రజాశక్తి- ఆమదాలవలస

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత 36 మంది ప్రాణాలు కోల్పోయారని మానసిక రోగిగా మారి నిరాధార ఆరోపణలు చేస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డిని ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేయాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ శవం కనిపిస్తే చాలు నాదే అంటూ శవ రాజకీయాలు చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ ఆయన మానసిక స్థితి మారలేదన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఇతోధికంగా వరాలు ప్రకటించిన మరుసటి రోజే ఎపి పరువు తీసే విధంగా దేశ రాజధాని ఢిల్లీలో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సిఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉన్న సమయంలో చంద్రబాబు నాయుడుపై అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపించిన సమయంలో తమ అభిమాన నాయకుడికి జరిగిన అవమానంపై తట్టుకోలేక ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శించడమే కాకుండా రూ.ఐదు లక్షలు చొప్పున నష్ట పరిహారం చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. గత అరాచక ప్రభుత్వంలో స్పీకర్‌గా పనిచేసి జగన్నాథ రథచక్రాలలో తాను ఒక చక్రం అంటూ ఊదరగొట్టిన తమ్మినేని సీతారాం బాలాజీ మఠం భూముల ఆక్రమణలు, కొత్తరోడ్డు ప్రాంతంలో ఉన్న అపార్ట్మెంట్లకు డబ్బులు తీసుకుని విద్యుత్ మీటర్లు ఇచ్చిన దురాగతాలపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి శిక్షించాలని కోరారు. మాజీ రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఢిల్లీ వెళ్లనే లేదని, ఆ పార్టీ అధికారంలో ఉండగా వందలాది ఎకరాల భూములను ఆక్రమించుకోవడంతో పాటు అనేక అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వీరిద్దరి భూ బాగోతాలు, అక్రమాలను బయటకు తీసి శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టిడిపి మహిళా ఉపా ధ్యక్షులు ఎన్ని శ్రీదేవి, డాక్టర్ పప్పూర్ నికుంజ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రతాప్

ప్రభుత్వ నిర్ణయంపై హర్షం

మెళియాపుట్టి: రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకం ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రయివేట్ పాఠశాలలకు పథకం వర్తించడంపై మండల ప్రయివేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులు జెఎస్ఎస్ ప్రతాప్ హర్షం ప్రకటించారు. స్థానిక మండల కేంద్రంలో యూనియన్ ప్రతినిధులతో కలిసి గురువారం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామని అన్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రయివేటు పాఠశాలలకు మనుగడకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కలమట శేఖర్, చిన్నికృష్ణ, సుగ్గు ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న బ్యాంకు అధికారులు

బ్యాంకు సేవలపై అవగాహన

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

డ్వాక్రా పొదుపు సంఘాలకు బ్యాంకులు అందిస్తున్న వివిధ సేవలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని ఎపిఎం ప్రసాదరావు అన్నారు. మహిళా సమైఖ్య భవనంలో సంఘ సభ్యులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ బెస్డ్ రికవరీ, మెకానిజాం, మనం-మన బ్యాంకు, పొదుపును వారి అంతర్గత అవసరాలకు విత్డ్రాలు ఇవ్వడం వంటివి వివరించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేయడం, వాటికి రుణాలు ఇవ్వడం, మహిళలను కోటీశ్వరులు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వ పథకాల వంటి రుణాలు చేస్తున్న కార్యక్రమాన్ని ఆధారంగా చేసుకుని ఇవ్వడంపై చరించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ లీలంత మిశ్రా, డి.శోభన్‌బాబు, సిసిలు, అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్లేశ్వరరావు

రుణాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి- పలాస

గ్రామాల్లో డ్వాక్రా మహిళలకు రుణాలు మంజూరు చేయడంతో పాటు సకాలంలో రుణాలను బ్యాంకుకు చెల్లించేవిధంగా చర్యలు చేపట్టాలని వెలుగు ఎపిఎం మల్లేశ్వరరావు సూచించారు. పలాస వెలుగు కార్యాలయంలో గురువారం సిసిలు, సిఎఫ్‌లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పెరటి కూరగాయల పెంపకం పథకం ద్వారా విత్తనాలను సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో సిసిలు వెంకటరమణ, రేణుక, నాగమ్మ, సిఎఫ్‌లు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.



కందిపప్పును పరిశీలిస్తున్న అధికారులు

ధరల పట్టిక పెట్టాలి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

దుకాణాల్లో విక్రయిస్తున్న కందిపప్పు, బియ్యంల్లో నాణ్యతా ప్రమాదాలు పాటించాలని, అలాగే ధరల పట్టిక పెట్టాలని జిల్లా సివిల్ సప్లయి అధికారి బి.శాంతిశ్రీ అన్నారు. డిటి కె.రాముతో కలిసి కోటబొమ్మాళిలోని పలు కిరాణా షాపులు. సూపర్ మార్కెట్లో కందిపప్పు, బియ్యంలలో నాణ్యతను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడి నుంచి తరచూ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి దుకాణంలోనూ ధరలు పట్టిక కచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు. కందిపప్పు ప్రభుత్వం రూ.151 నుంచి రూ.160కే విక్రయాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. అలాగే స్నానామసూరి బియ్యం రూ.55 నుంచి 49కి, బిపిటి రూ.52 నుంచి రూ.48కే విక్రయించాలన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి నోటిఫికేషన్

ప్రజాశక్తి - టెక్కలి

టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో కామర్స్ సబ్జెక్టు బోధనకు గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేశామని ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబూరు గోవిందమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పిజిలో 55 శాతం మార్కులు సాధించి, నెట్, స్లెట్‌లో అర్హత పొంది ఉండాలన్నారు. ఈ నెల 1న ఉదయం 10 గంటలకు కళాశాలలో నిర్వహించనున్న ఇంటర్వ్యూకు హాజరుకావాలని తెలిపారు.

మన ఆరోగ్యం మన చేతుల్లోనే...

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఆరోగ్యపై అశ్రద్ధ వహించద్దని, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని, ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రముఖ వైద్యులు డాక్టర్. వండాన శిమ్మన్న గురువారం తెలిపారు. నగరంలోని 80 అడుగుల రోడ్డు కూడలి వద్ద ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని జెసిఐ శ్రీకాకుళం ఆధ్వర్యాన నిర్వహించారధీ సందర్భంగా ఆయన పాల్గొని ప్రజలకు ఆరోగ్యంపై అవగహన కల్పించారు. వాతావరణంలో మార్పుల దృష్ట్యా డెంగీ, విష జ్వరాలు వచ్చే అవకాశాలు ఎక్కువని, వీలైనంత వరకు ఆరుబయట దొరికే ఆహారానికి దూరంగా ఉండాలని, అప్పుడే మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. జెసిఐ శ్రీకాకుళం మెయిన్ వారోత్సవాల్లో భాగంగా ఆరోగ్యం, శుభ్రత, పరిశుభ్రతలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించటం మంచి ఆలోచనన్నారు. జెసిఐ అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ గోరువెచ్చని నీటిని తాగటం శ్రేయస్కరమన్నారు. చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కిల్లి జైకృష్ణ, పొడుగు చరణ్, జి.జనార్దన్, తవుడు పాల్గొన్నారు.

వరుసక్రమంలో వరి నాట్లు వేసుకోవాలి



వరుసక్రమంలో వరి నాట్లు వేస్తున్న రైతులు

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలో ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా సిబ్బంది రైతులచే లైన్ షోయింగ్ పద్ధతిలో వరి నాట్లను వేయించారు. ఈ సందర్భంగా ఎల్‌టు. డిజిటల్ సురేష్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వరి పంటను రైతులతో క్షేత్రస్థాయిలో సాగు చేయిస్తున్నామని, అందులో భాగంగా చేపేనపేటలో 8 ఎకరాల విస్తీర్ణంలో లైన్ షోయింగ్ విధానంలో నాట్లు వేయించామన్నారు. వరుస క్రమంలో వరి నాట్లు వేసుకొని సాగు చేయడం వలన పంటకు పురుగులు, తెగుళ్ల ఉధృతి తగ్గి దిగుబడి వస్తుందన్నారు. గ్రామంలో రైతులందరూ లైన్ షోయింగ్ విధానంపై చాలా ఆసక్తితో వరి సాగు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చిరంజీవి, తిరుపతిరావు, లక్ష్మి, కృష్ణవేణి, జానకిరామ్ పాల్గొన్నారు.



చిత్రపటాల వద్ద నివాళ్లర్పిస్తున్న నాయకులు

జవాన్లకు నివాళి

టెక్కలి: జమ్మూ-కాశ్మీర్ సరిహద్దులో తీవ్రవాదుల కాల్పుల్లో ఇటీవల మృతి చెందిన జవాన్లు డొక్కరి రాజేష్, సనపల జగదీశ్వరరావులకు ఎఐవైఎఫ్ నాయకులు గురువారం నివాళ్లర్పించారు. స్థానిక ఎస్‌సి వసతిగృహ ఆవరణలో గురువారం సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఆ సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి మెజ్జాడ యుగంధర్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన జవాన్లు మృతి యువతకి ఆదర్శప్రాయమన్నారు. మృతుని కుటుబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కిరణ్, ప్రేమ్‌చంద్, సాయికుమార్, మౌళి తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: 1999 జూలై 26న కార్గిల్ విజయ్ దివస్ అమరులైన వీరజవాన్లకు మద్దతుగా గురువారం రైతుబజారు నుంచి ఎన్‌టిఆర్, ఎర్రన్నాయుడు పార్కు వరకు మాజీ సైనికాధికారి మెట్ట మన్మధరావు ఆధ్వర్యాన మాజీ సైనికులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్గిల్ యుద్ధంలో ఎంతో మంది సైనికులు దేశం కోసం ప్రాణాలు అర్పించారని అన్నారు.

కోనేరు గట్టు ఆక్రమణ



కర్రలను పాతిన ఆక్రమణదారులు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

మేజర్ పంచాయతీ టెక్కలి పట్టమహదే కోనేరు గట్టు ఆక్రమణకు గురైంది. గతంలో వైసిపి ప్రభుత్వం షాపింగ్ కాంప్లెక్స్, రన్నింగ్ ట్రాక్, పార్కు నిర్మించాలనే ఉద్దేశంతో ఈ గట్టుపై రూ.60 లక్షలతో వెడల్పు చేసి వాల్ నిర్మించింది. ఇటీవల అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. దీంతో ఆక్రమణదారులు కర్రలు పాతి పెట్టారు. దీనిపై పంచాయతీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రూ.కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాలను పలువురు అక్రమించుకుంటున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు ఆక్రమణలు తొలగించాలని కోరుతున్నారు.



పరిశీలిస్తున్న మంగమ్మ

ఆధార్ డ్రైవ్ తనిఖీ

కవిటి: మండలంలోని మాణిక్యపురం, కుసుంపురం, కవిటి సచివాలయాలు నిర్వహిస్తున్న ఆధార్ డ్రైవ్‌ను డిఎల్‌డిఒ అలివేలు మంగమ్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు రికార్డులను పరిశీలించి సిబ్బందిని సుతిమెత్తగా హెచ్చరించారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని, సిబ్బంది వ్యక్తిగత సమాచారం ఇందుకు మినహాయింపు కాదని అన్నారు. సిబ్బంది సమయపాలన పాటించి, ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం ఆయా సచివాలయాల్లో జరుగుతున్న ఆధార్ క్యాంపులపై సిబ్బందికి పలు సలహాలు అందిస్తూ పూర్తిస్థాయిలో ఆధార్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి, ఇఒపిఆర్‌డి శివాజీ పాణిగ్రాహి, ఇఒ వీరభద్రస్వామి, కార్యదర్శి రవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వాకర్స్ ప్రతినిధులు

ప్రజశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలో పిఎస్ఎన్ఎం స్కూల్ ఆవరణలో ఈనెల 28న న్యూ ఆదిత్య వాకింగ్ క్లబ్, జుంబా డాన్స్ క్లబ్‌ల ఆధ్వర్యాన మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారని, వాకర్స్ ఈ శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు జి. ఇందిరా ప్రసాద్, ఎస్.జోగినాయుడు, బి.వి.రవిశంకర్, డాక్టర్ మధు విలేఖరి పిలుపు నిచ్చారు. ప్రతిఒక్కరూ విధిగా రక్తదానం చేయండి.. ప్రాణదాతగా నిలవండి అంటూ నినాదాలు చేశారు. నడక సంఘాల నేతలు, జుంబా డాన్స్ క్లబ్ బృందం సారథ్యంలో జరుగుతున్న ఈ శిబిరాన్ని నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ప్రారంభిస్తారన్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. మానవ సేవయే మాధవ సేవ అనే నినాదంతో నడక సంఘాలు అనేక సామాజిక హిత కార్యక్రమాలు చేపడుతున్నాయని వారు అన్నారు. కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు బి.దేవీ ప్రసాద్, జి.లక్ష్మి, డాక్టర్ జివిఎన్ రావు, గజల్స్ వాసుదేవ్, గుడ్ల జగ్గారావు, బైరి శ్రీనివాస్, పి.నాగేశ్వరరావు, గోలీ సంతోష్, గోలీ ఉమా మహేశ్వరరావు, ఎం.మల్లి బాబు, వై.మోహన్, పట్నాన శేఖర్, వాసంతి పాల్గొన్నారు.



రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్లపొదలు

జంగిల్ క్లియరెన్స్ లేక అవస్థలు

నౌపడ: సంతబొమ్మాళి మండలంలో సీతానగరం వద్ద జంగిల్ క్లియరెన్స్ చేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నౌపడ - వెంకటాపురం రహదారిలో సీతానగరం నుంచి శలగపేట వరకు కిలోమీటరు మేర రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు ఉన్నాయి. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారి మార్గమైన ముళ్ల పొదల్లోనే ప్రయాణం చేయాల్సిన పరిస్థితి. బస్సు వచ్చిందంటే వేరే వాహనం తప్పించుకు వెళ్లలేకపోతుంది. బస్సులో ఉన్న ప్రయాణికులకు కిటికీ దగ్గర ఉంటే ముళ్ల పొదల వల్ల గాయాల పాలవుతున్నారు. నిత్యం ఇదే రహదారిలో నాయకులు, అధికారులు ప్రయాణిస్తున్నా ఎవరూ పట్టించు కోకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు ఇప్పటికైనా చర్యలు చేపట్టి జంగిల్ క్లియరెన్స్ చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



నియామక పత్రాన్ని అందజేస్తున్న విసి రజని

అంబేద్కర్ అధ్యయన కేంద్ర డైరెక్టర్‌గా పద్మారావు

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

డా.బిఆర్ ఎయులో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ అధ్యయన కేంద్ర డైరెక్టర్‌గా 'వర్శిటీ రసాయనశాస్త్ర విభాగపు సహాయ ఆచార్యుడు డా.ఎం.పద్మారావు నియమితులయ్యారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను వర్శిటీ వైస్ ఛాన్సలర్ కె.ఆర్.రజని గురువారం పద్మారావుకు అందజేశారు. విశ్వ మేధావి డా.అంబేద్కర్‌పై మరిన్ని లోతైన పరిశోధనలు, ప్రచురణలు చేయాల్సిన బాధ్యత ఈ కేంద్రానిదేనని సూచించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య బి.అడయ్య, రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత ఉన్నారు.



చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న సిబ్బంది

వెంకటరమణ మృతికి సంతాపం

ప్రజాశక్తి- మెళియాపుట్టి

తూర్పుగోదావరి నర్సాపురం ఎంపిడిఒ వెంకటరమణ మృతి బాధాకరమని మెళియాపుట్టి ఎంపిడిఒ భాస్కరరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వెంకటరమణ చిత్రపటానికి గురువారం పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వెంకటరమణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఎఒ తిరుపతి పట్నాయక్, తిరుపతిరావు, హేమలత, శాంతామణి, మురళి, కిరణ్ పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందిస్తున్న సభ్యులు

హెల్పింగ్ హాండ్స్ సేవలు భేష్

ప్రజాశక్తి- కవిటి

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని కో-ఆప్షన్ మెంబర్ పాండవ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని నెలవంకలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో 13 మేకలను పోగొట్టుకున్న దుర్గాసి, శ్యామలకు హెల్పింగ్ హాండ్స్ గురువారం ఆర్థిక సాయం అందించింది. నెలకు సరిపడే నిత్యావసర సరుకులతో పాటు రూ.5వేలు అందజేసింది. కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



ఎరువులను పంపిణీ చేస్తున్న నాయకులు

ఎరువుల పంపిణీ

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

సంతబొమ్మాళి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా యూరియా, డిఎపి ఎరువులను టిడిపి నాయకులు, వ్యవసాయ అధికారులు గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఎఒ ఆర్.అప్పారావు సిఇఒ మాధురి, చెట్టు కాంతారావు, చల్ల జగ్గారావు, కూచెట్టి భానుప్రకాష్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

కోటబొమ్మాళి: ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయని, ప్రతిఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఎస్‌బిఎం ఐఇసిడిఎస్ కె.అమ్మోజీరావు, జె.జె.ఎం. కె.మురళీ మోహనరావులు అన్నారు. మండలంలోని తిలారి జెడ్‌పిహెచ్ స్కూల్‌లో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం చేయాలన్నారు. కాచి చల్లార్చి నీళ్ల తాగడం, భోజనం ముందు సబ్బుతో చేతులు కడుక్కోవడం, మలమూత్ర విసర్జించిన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవడం వంటివి చేయాలన్నారు.

కపాసుకుద్దిలో వైద్య శిబిరం

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని కపాసుకుద్దిలో రాజపురం పిహెచ్‌సి డాక్టర్ శశిధర్ ఆధ్వర్యాన గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. అనంతరం గ్రామంలో పరిసరాలు పరిశీలించి గ్రామస్తులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వర్షాలు ఊపందుకున్న నేపథ్యంలో గ్రామంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలని సూచించారు. ఎప్పటికప్పుడు కాలువలు పరిశుభ్రం చేసి బ్లీచింగ్ వేయాలని, సాయంత్రం వేళల్లో ఫాగింగ్ చేపట్టాలని సూచించారు. గ్రామస్తులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇఒ అభిమన్యు సోయి, కేశవరావు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి శశిధర్